

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 21 ఏప్రిల్ 2025 4 పేజీలు



# బయోమైనింగ్ పేరిట బోధన్ మున్సిపాలిటీలో భారీ అవినీతి..??





సూర్య బోధన్

బోధన్ మున్సిపాలిటీలో ప్రతిరోజు సేకరించే చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలిస్తారు, అయితే ఈ చెత్త వలన పర్యావరణానికి హాని కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో బయోమైనింగ్ పేరిట డంపింగ్ యార్డ్‌లోని చెత్తను దాదాపు 5 నుండి 6 రకాల వ్యర్ధాలుగా వేరుచేసి పర్యావరణానికి హాని కలగకుండా ఈ వ్యర్ధాలను వినియోగిస్తూ ఉంటారు. సదరు కాంట్రాక్టర్ సి డి ఎం ఏ హైదరాబాద్ వారి నుండి వర్క్ అగ్రిమెంటు చేసుకొని డంపింగ్ యార్డులో బయోమైనింగ్‌కి సంబంధించిన మిషనరీని ఇన్స్టాల్ చేసి ప్రాసెస్ చేయించడం ప్రారంభించారు. కానీ మున్సిపల్ అధికారులు అనగా సెంట్రింగ్ ఇన్స్పెక్టర్ గాని, అసిస్టెంట్ ఇంజనీర్ గాని పర్యవేక్షణ లేకుండా సదరు కాంట్రాక్టర్ తయారుచేసిన బిల్లులను అప్రూవల్ ఇచ్చి దానికి సంబంధించిన దాదాపు 70 లక్షల రూపాయల నగదును చెక్కు రూపంలో కాంట్రాక్టర్‌కు ఇవ్వడం జరిగింది.కానీ ఇందులో చాలా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2లో

## డయాబెటిస్‌కు చెక్ పెట్టే జొన్న రొట్టె..!

- జొన్న రొట్టె , రాగి జావాతో, ఏ వ్యాధి మనకు దరిచేరదు..!
- ఆరోగ్యానికి ప్రాధాన్యం ఎల్లారెడ్డి పట్టణ ప్రాంతాల్లో వెలుస్తున్న జొన్న రొట్టెల కేంద్రాలు
- ఉపాధి పొందుతున్న మహిళలు

సూర్య ఎల్లారెడ్డి

సమాజంలో ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యమిస్తున్నారు. ప్రస్తుత వాతావరణం, ఆహారపు అలవాట్లలో మార్పులు, రసాయనిక ఎరువులతో పండించిన ఆహార పదార్థాలు వెరసి మానవుని శరీరం విషతుల్యమవుతున్నది. 40 ఏళ్లలోపే బీపీ, షుగర్, గుండె జబ్బులు వంటివి వస్తున్నాయి. ఈనేపథ్యంలో ఆరోగ్యానికి హాని కలిగించే ఫాస్ట్ ఫుడ్, నూనె వస్తువులు అంత శ్రేయసరం కాదని వైద్యులు పేర్కొంటున్నారు. దీంతో, పేద, మధ్య తరగతి కుటుంబీకులు తిన్న ఆహారమే నేడు అన్ని వర్గాలకు (మిగతా 2లో)





## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

- తెలంగాణ సమాజంలో ధనిక, పేద అంతరాన్ని తొలగించింది
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ
- లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం

2లో



## భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్‌కు భూమి పటం
- అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

2లో



# బయోమైనింగ్ పేరిట బోధన్ మున్సిపాలిటీలో భారీ అవినీతి..??

**(మొదటి పేజీ తరువాయి)**

ఎందుకంటే ప్రతిరోజు ఎంత చెత్తను ప్రాసెసింగ్ చేస్తున్నారో సంబంధిత పర్యవేక్షణ అధికారి సమక్షం లో తూకం వేసిన తర్వాత మాత్రమే ప్రాసెసింగ్ చేయాలి, ఆ తరువాత ప్రాసెసింగ్ చేసిన అందులో వెలువడిన వ్యర్థాలను దానికి సంబంధించిన అధికారుల సమక్షంలో రోజువారి రిజిస్టర్లో నమోదు చేసి దాని ప్రకారమే బిల్లు రికార్డ్‌చేసి పైకము చెల్లించవలసి ఉంటుంది. ఇక్కడ అలా కాకుండా కాంట్రాక్టర్ చెప్పిన విధం గా వారి యొక్క సూపర్‌వైజర్ ఇచ్చిన రికార్డు ప్రకారము పైకము చెల్లించడం జరిగింది. దీనికి ప్రతిఫలంగా కమిషనర్‌కి కాంట్రాక్టర్ పైకము చెల్లించిన మరుసటి దినము కారును బహువ ుతిగా ఇచ్చినట్లు పట్టణ ప్రజల నోట గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ చోద్యం చూస్తుం టే ఇందులో కమిషనర్ భారీ అవినీతికి పాల్పడినట్లు బోధన్ ప్రజలు అనుకుంటున్నారు. ఇక బయోమైనింగ్ విషయానికొస్తే అక్కడ ప్రాసెసింగ్ చాలా తక్కువ జరిగినది, కాబట్టి ఉన్నతాధికారులు కలగజేసుకొని నిజా నిజాలు నిగ్గు తేల్చి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అవినీతి ఎలా జరిగిందో రికార్డులు పరిశీలించి ప్రజాధనాన్ని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ బయోమైనింగ్ ప్లాంట్‌కి డంపింగ్ యార్డ్‌లో ప్రత్యేకంగా విద్యుత్ మీటర్ బిగించడం జరిగింది, కాబట్టి ఈ భయం మైనింగ్ ప్లాంట్లో ఒక టన్ను చేతకు ఎంత విద్యుత్ వినియోగిస్తారో అంచనా వేసి ఇప్పటివరకు ఎన్ని టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేశారో దానికి సంబంధించి ఇప్పటివరకు ఎన్ని యూనిట్లు విద్యుత్ వినియోగించారు పూర్తి వివరాలు బయటకు తీసినట్లైతే ఇందులో జరిగిన అవినీతి బట్టబయలయ్యే అవకాశం ఉంది, కాబట్టి నిజా నిజాలు బయటకు తీసి అవినీతికి పాల్పడినట్లు తేలితే వారి నుండి ప్రజల సొమ్మును రికవరీ చేసి సంబంధిత అధికారులను చట్ట ప్రకారం శిక్షించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. ఇందులో కొసమెరుపు ఏమనగా ఈనెల 4వ తేదీన ఈ బయోమైనింగ్ ప్రాసెసింగ్ సంబంధించిన పూర్తి వివరాలు ఆర్.టి.ఐ చట్టం ద్వారా బోధన్ మున్సిపాలిటీలో సమాచారం కోరినట్లు సమాచారం. ఆర్.టి.ఐ చట్టంలో సమాచారం ఇవ్వడానికి ఒక్క నెల గడువు ఉంటుంది, కాబట్టి ఈ గడువులోపే అందులో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి డంపింగ్ యార్డ్‌లో బయోమైనింగ్‌కి సంబంధించిన సిబ్బంది మాత్రమే రాత్రి వేళల్లో అక్కడ ఉంటారు, కాబట్టి వారి ద్వారా ఈనెల 19వతేదీ శనివారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో ప్రాసెసింగ్ కాని చెత్తకు నిప్పంటించి ఎటువంటి ఆధారాలు దొరకకుండా కప్పిపుచ్చే ప్రయత్నంలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగినట్లు దీని చిత్రీకరించి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతుంది. ఈ తతంగం మొత్తం పరిశీలించిన మీదట ఇందులో చాలా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, పైన తెలిపిన కమిషనర్ యొక్క అవినీతికి ఈ యొక్క ఫైర్ ఆక్సిడెంట్‌కి ఏదో సంబంధం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, కాబట్టి ఉన్నతాధికారులు తక్షణమే కలుగజేసుకొని ఇందులో జరిగిన అవినీతిని బయటకు తీసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు. లేనియెడల ఇలాంటి అవినీతి కార్యకలాపాలు ఇంకా కొనసాగినట్లయితే నీతికి నిజాయితీకి మారుపేరైనటువంటి స్థానిక ఎమ్మెల్యేకి వారితో పాటు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది, కావున ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిజా నిజాలను నిగ్గు తేల్చాలని ప్రజల కోరుకుంటున్నారు.

# డయాబెటిస్ కు చెక్ పెట్టే జొన్న రొట్టె..!

**(మొదటి పేజీ తరువాయి)**

దివ్య ఔషధంగా మారింది. కార్పొరేట్ వ్యాపారుల నుంచి రిక్షా తొక్కే సామాన్యుడి వరకు నోరూరించే వంటకాలకు స్వస్తి చెబుతూ, పూర్వకాలం నాటి జొన్న, సజ్జ రొట్టెలు, రాగి జావ వైపు దృష్టి మళ్లించారు. దీంతో ప్రస్తుతం మార్కెట్లో కిలో బియ్యం రూ .50 ఉండగా, తెల్ల జొన్నల ధర రూ 50 నుండి.60 పలుకుతున్నది. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడ చూసినా జొన్నరొట్టెల తయారీ కేంద్రాలు వెలుస్తున్నాయి. ఇండ్లల్లో కూడా అనేక మంది అన్నం కు బదులు జొన్న పిండితో తయారు చేసిన ఆహారంతీసుకుంటున్నారు. పలు రకాల ధాన్యపు గింజలు కలిపి నూనె లేకుండా రొట్టెలు చేసుకొని తింటున్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో తెల్ల జొన్నలకు డిమాండ్ పెరిగింది.

**- పోషక విలువలు పుష్కలం**

ఫైబర్ పుష్కలంగా లభించే తెల్ల జొన్నలు, రాగులు, సజ్జల్లో అనేక పోషక విలువలు ఉన్నాయి. వీటితో చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా శరీరంలో చక్కెర నిల్వలు తగ్గి మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. మధుమేహం ఉన్న వారు జొన్నలు, రాగులు, సజ్జల వాడకాన్ని అధికం చేస్తున్నారు. మంచి పోషక విలువలున్న ఆహారం కావడంతో వైద్యులు సైతం వీటి వైపు మొగ్గు చూపుతున్నారు. మధుమేహం, బీపీ, ఇతర దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి తినాలని సూచిస్తున్నారు. దీంతో పట్టణాల్లో జొన్న రొట్టెలు తయారు చేస్తున్న వారికి ఉపాధి కూడా దొరుకుతున్నది. ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో చాలామంది మహిళలు , పొయ్యి ఏర్పాటు చేసి కొనుగోలుదారుల ఎదుటనే తయారు చేస్తూ, అందజేస్తున్నారు. వేడివేడిగా ఉంటుండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో పట్టణ వాసులు వీటిని ఇండ్లకు తీసుకెళ్లి ఇంటిల్లి పాది అల్పాహారంగా తీసుకుంటున్నారు. దాంతో అటు అందరికీ ఆరోగ్యం లభిస్తుంది , ఇటు పల్లెల నుండి పట్టణానికి వచ్చి రొట్టెలు చేస్తూ

**- ఉపాధి లభిస్తుందని చాలామంది మహిళలు అంటున్నారు**

పొట్టకూటి కోసం వేరే ఊర్ల నుండి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి రొట్టెల వ్యాపారం చేసి ఉపాధి పొందుతున్నట్లు తెలుపుతున్నారు. కిరాయి ఇంట్ల ఉండి సొంతంగా మా కాళ్లపై మేము బతకాలని జొన్న రొట్టెల వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నం. పెద్దగా పెట్టుబడి అవసరం లేకుండా వ్యాపారం మొదలుపెట్టినం. ఒక్కో రొట్టె రూ .10 చొప్పున అమ్ముతున్న. రోజుకు 50 నుండి100 రొట్టెల దాకా అమ్మి రూ.500 నుండి1000 వరకు సంపాదిస్తున్న. జొన్న రొట్టెల మహిళలు.

**డాక్టర్ నాగేశ్వరరావు , ఎంబిబిఎస్ జనరల్ సర్జన్ లాప్రోస్కోపిక్ సర్జన్ (ఎస్ వి ఎస్) ఆరోగ్య సూచనలు .**

రోజు రాగి జావా జొన్న రొట్టె తో అన్ని వ్యాధులకు చెక్ పెట్టినట్లే అని డాక్టర్ నాగేశ్వరరావు సూర్య మేజర్ న్యూస్ తో చరవాణిలో మాట్లాడారు ఈ రోజుల్లో చాలామంది బరువు తగ్గాలన్న ఉబకాయం



నివారించాలన్నా ఇవే ఉత్తమమని సిఫార్సు చేస్తున్నారు ఇవి మాత్రమే కాక జొన్న రొట్టెలు తినడం వలన దీర్ఘకాలిక వ్యాధులు మన జోలికి రావని, కొలెస్ట్రాల్ తగ్గిస్తుందని, జొన్న రొట్టెలు ఫైబర్ ఎక్కువ ఉంటుందని కొలెస్ట్రాల్ తగ్గుతుందని తెలిపారు, జొన్న రొట్టె తినడం వల్ల మోషన్స్ ఫ్రీగా ఉంటాయని ఎముకల పట్టుత్వాన్ని కలిగి ఉంటుందని కాల్షియం లభిస్తుందని హార్ట్ కు సంబంధించిన, రోగాలు దూరంగా ఉంటాయని చెప్పారు జొన్న రొట్టె, రాగి జావా తీసుకోవడం వలన మన శరీరంలో అనేక మార్పులు వస్తాయని అన్నారు మధుమేహ సమస్య ఉన్నవారు రాత్రి భోజనంలో అన్నం మానేసి జొన్న రొట్టె తినాలని ఆయన సూచించారు ఉదయం రాగి జావా ఆరోగ్యానికి చాలా మంచిదని తెలియజేశారు జొన్నలలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయని (నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్) నివేదికలు వెల్లడిస్తున్నాయని ఆయన అన్నారు ఇతర ధాన్యాలతో పోలిస్తే జొన్నల్లో శక్తివంతమైన ఆంటీ ఆక్సిడెంట్లు ఫినోలిక్ సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి ఇవి జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా దీర్ఘకాలిక రోగాల ప్రమాదాన్ని తగ్గిస్తాయని ఆయన అన్నారు.

# ట్రాక్టర్ కిందపడి బాలుడు మృతి

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని గుడి తండా గ్రామానికి చెందిన మలావత్ చిన్న , వయసు మూడేళ్లు. ఈ బాలుడు శనివారం తన ఇంటి ముందు ఆడుకుంటుండగా దురదృష్టవశాత్తు ఒక విషాద సంఘటన జరిగింది. ఇంటి సమీపంలో పార్క్ చేసిన ట్రాక్టర్ పై కూర్చుని ఆడుకుంటున్న చిన్నారి, ట్రాక్టర్ అనుకోకుండా ట్రాలీతో సహ రివర్స్‌లో వెనక్కి జరగడంతో బాలుడు ట్రాక్టర్ టైర్ల కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబసభ్యులు వెంటనే బాలుడిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో వైద్యులు చిన్నారి ఇప్పటికే మృతి చెందినట్టు ధృవీకరించారు. ఈ విషాదకర సంఘటనతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలుడి మృతికి సంబంధించిన వివరాలతో కుటుంబ సభ్యులు రాజంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలు, అనేదానిపై ఎస్ఐ పుష్పరాజు ఆధ్వర్యంలో విచారణ ప్రారంభమైంది..



# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని, దేశంలోనే మరెక్కడా ఈ తరహా కార్యక్రమం అమలు చేయడం లేదని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీస్ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హర్షం వెలిబుచ్చారు. సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం తెలంగాణ సమాజంలో ధనిక, పేద అంతరాన్ని దూరం చేసిందని ఆయన అభిప్రాయపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 17వ డివిజన్లో గల దుబ్బ అభయహస్తం కాలనీలో సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సహపంక్తి భోజనం చేశారు. స్థానికులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో ఇదివరకు దొడ్డుబియ్యంతో వండిన భోజనం టిఫిన్ లో పెట్టి ఇచ్చేవారమని, దీంతో వారు సన్నబియ్యం తినే పిల్లలతో కలిసి బడిలో భోజనం చేసేందుకు ఒకింత ఇబ్బంది పడేవారని స్థానిక మహిళలు మంజుల, రాజశ్రీ, నసీం తదితరులు ప్రభుత్వ సలహాదారు దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుండడంతో తమ పిల్లలు కూడా బడులలో ఆర్థిక పలుకుబడి కలిగిన కుటుంబాల పిల్లలతో కలిసి సంతోషంగా భోజనం చేస్తున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పేద, సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తోందని అన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు కూడా ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఆయన వెంట రాష్ట్ర వ్యవసాయ, రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, సుడా చైర్మన్ కేశ వేణు, డీసీసీ అధ్యక్షుడు ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు ఉన్నారు.

# భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని తెచ్చిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పష్టం చేశారు. ముఖ్యంగా ధరణి ద్వారా పరిష్కారానికి అవకాశం లేకుండాపోయిన అనేక సమస్యలకు భూభారతి కొత్త చట్టం పరిష్కారం కల్పిస్తుందని అన్నారు. ఈ మేరకు రైతులకు వెసులుబాటు కల్పిస్తూ, కీలక అంశాలను కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పొందుపర్చారని సూచించారు. భూ భారతి చట్టంపై ఆదివారం ఆలూర్, డొంకేశ్వర్ మండల కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఒక్కో అంశం వారీగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలు త్వరలో జారీ కానున్నాయని అన్నారు. 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు గ్రామీణ ప్రాంతంలోని వ్యవసాయ భూమిని సాధాబైనామా ద్వారా కొనుగోలు చేసి, గడిచిన పుష్కర కాలంగా అనుభవంలో ఉంటూ, 2020 అక్టోబర్ 12 నుండి నవంబర్ 10వ తేదీ మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులను ఆర్డీఓ లు విచారణ చేసి, అర్హత కలిగిన వారి సాధాబైనామాలను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేనివి క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు, భూమి వివరాలను నమోదు చేసి పాస్ బుక్ జారీ చేస్తారని వివరించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఆధార్ కార్డు తరహాలోనే భూమికి సంబంధించిన వివరాలతో రైతులకు భూధార్ సంఖ్యను కేటాయిస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పడుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్ లు, రైతులు పాల్గొన్నారు.

# గుప్పు మంటున్న గంజాయి

## - సిగరెట్ల మాటున స్వీకరణ



**సూర్య వేల్పూర్**

గ్రామ గ్రామాన గంజాయి గుప్పుమంటుంది. ముఖ్యంగా ఒక గ్రామం నుండి యువకులు మరో గ్రామానికి బయలుదేరు స్థానికంగా ఉండే కిరాణా దుకాణాల్లో సిగరెట్ల మాటున గంజాయి ని స్వీకరిస్తూ తమ జీవితాలను పణంగా పెడుతు న్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని యువకులు 12 నుంచి 18 సంవత్సరాలలోపు పిల్లలు ద్విచక్ర వాహనాలపై వెళ్తూ గంజాయిని కొనుగోలు చేస్తూ స్వీకరిస్తున్నారు. ముఖ్యంగా ఇది వేసవి కాలం కావడంతో పిల్లలకు అడ్డు అదుపు లేకుండా వాహనాలు చేతికి ఇవ్వడంతో లైసెన్స్ లేకుండానే వాహనాలను నడుపుతూ గంజాయిని కొనుగోలు చేయడానికి అడ్డాలకు బయలుదేరుతున్నారు. అంతేకాకుండా మూడు గ్రామాలకు ఒక్కడు సరఫరా చేస్తూ డీకోడింగ్ ద్వారా పలానా వద్దకు రావాలని చెప్పడంతో వీరు బయలుదేరి కొనుగో లు చేస్తున్నారు. అదేవిధంగా దొనకల్ శివారు లోని పడిగల్ శివారులోని గుమ్మిరియాల మోర్తాడు మండలాల నుండి గంజాయి సప్లై చేస్తున్న ముఠా విచ్చలవిడిగా తయారయ్యారు. ముఖ్యంగా గ్రామాల్లోని కిరాణా షాపులు బెల్ట్ షాపులకు ఈ గంజాయిని సరఫరా చేస్తుండటం విస్మయానికి గురిచేస్తోంది.

సిగరెట్ రూపంలో గంజాయిని కలిపి ఒక్కో సిగరెట్ను 200 రూపాయలకు యువకులు కొను గోలు చేసి గంజాయిని సేవిస్తున్నారు. గంజాయి సేవించిన యువకులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపకపోవడం వారి తల్లిదండ్రులు పిల్లలపై కన్నేసి ఉంచకపోవడం పెను ఉపద్ర వానికి దారితీస్తుంది. పిల్లలు ఇంటి నుండి బయలుదేరి సమయంలో ఎటు వెళ్తున్నారు అనే సమాచారం కూడా లేకుండానే వెళ్లినప్పటికీ తల్లిదండ్రుల యొక్క బాధ్యత రాహిత్యానికి పరాకాష్టగా మారింది ముఖ్యంగా వన్నెల్ బి నుండి వరద కాలువ రోడ్డుపైన దొనకల్ శివారు వరకు పిచ్చి మొక్కలు ఎక్కువ మొత్తంలో ఉండడంతో ఎవరికి కనబడకుండా మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. యువత పెడమార్గానపడడానికి తల్లిదండ్రుల భయం లేకపోవడం ఒక వంతు అయితే సంబంధిత శాఖ దృష్టి సారించకపోవడం దీని వెనుక పెద్ద ముఠామే ఉన్నదనేది పలు గ్రామాల్లో అభిప్రా యపడుతున్నారు. అదేవిధంగా బహిరంగంగా మద్యం సేవిస్తూ విందులు వినోదాలు అంటూ యువకులు ఏర్పాటు చేసుకొ ని గంజాయిని ఇతర మత్తు పదార్థాలను సేవించి పెడమార్గాన పడుతుండటం భయాందో ళనలో గురిచేస్తుంది. గంజాయి సేవించేటప్పుడు ఎవరైనా పెద్దవారు మందలించినట్లయితే వారిపై దాడి చేస్తూ ఉండడంతో సామాన్య ప్రజలు కూడా వారిని ఎలాంటి హెచ్చరిక లేకుండానే వదిలివేస్తున్నారు. ఇట్టి మత్తు పదార్థాలు జిల్లాలు దాటి మండలాల ద్వారా గ్రామాలకు సరఫరా అయి గంజాయి దందా మూడు పువ్వులు ఆరు సిగరెట్లుగా నడుస్తుంది. ఇట్టి గంజాయి దందా జిల్లాలను దాటి మండలాలకు సరఫరా అయ్యే స్థాయికి ఎదిగిపోయింది అంటే సంబంధిత శాఖ పట్టించుకోకపోవడం లేదా శాఖా కనుసనల్లోనే నడుస్తుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ దృష్టి సారించి గుప్పు మంటున్న గంజాయిని ఆర్పివేయాలని కోరుతున్నారు.

## అగ్ని మాపక ముగింపు వారోత్సవాలలో పాల్గొన్న పోలీస్ కమీషనర్

**సూర్య ఇందూర్**



అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథి మన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గౌరవనీయులు పి. సాయి చైతన్య, IPS., మన అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలోని అన్ని పరికరాలు క్లుప్తంగా పరిశీలించి మరియు స్కూలు విద్యార్థులకు ఎస్సే రైటింగ్ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ పిల్లలకు బహుమతులు అందజేశారు మరియు రిటైర్ అయినటువంటి ఫైర్ ఆఫీసర్లు మరియు లీడింగ్ ఫైర్ మేలు ఫైర్ మాన్లకు వారికి శాలువాతో సత్కరించారు మరియు మన ముఖ్య అతిథి గారు ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు ఎలా ఎక్కడ సంభవిస్తాయి మనము మన ఇంట్లో కానీ మనం కూర్చునే కారులో కానీ మనం ఇక్కడ కూర్చున్న గాని ఎక్కడ ఉన్న కానీ అగ్నిప్రమాదం సంభవించవచ్చు దానికంటే ముందు మనం ఫైల్ ప్రికాషన్స్ ఫైర్ సేఫ్టీ మెజర్స్ కంపల్సరీ బిగించుకోవలెను కంపల్సరీ పాటించవలెను ఫైర్ సేఫ్టీ పాటించండి మనము ఏమి చేయలేము కనుక అందరూ తప్పకుండా ఫైర్ సేఫ్టీని వినియోగించుకోవాలని అట్లాగే స్కూల్ విద్యార్థులకు చాలా మంచిగా క్లుప్తంగా చెప్పి కొన్ని ప్రశ్నలు కూడా వాళ్లకు ఇండివిజువల్గా అడిగి తెలుసుకున్నారు వాళ్ళు అగ్ని ప్రమాదం చిన్నది కానీ పెద్దది గాని చిన్నగా ఉన్నప్పుడు దాని అరికట్టే వలెను అది ఎక్కడైనా సంభవించని ముఖ్య సలహా ఇచ్చారు కనుక చిన్నగా ఉన్నప్పుడు అగ్ని ప్రమాదాన్ని కట్ ఆఫ్ చేయవలెను కోరినారు అలాగే జిల్లా అగ్నిమాపక అధికారి నిజాంబాద్ సిపి కి మా అగ్గిమాపక వారోత్సవాలకు క్లోజింగ్ కార్యక్రమానికి వచ్చినందుకు వారికి చాలా చాలా ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇట్లు నిజామాబాద్ అధికారి సీపీ నర్సింగ్ రావు, మా యొక్క తోటి సిబ్బంది వారికి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసినారు.

## వివాహ శుభకార్యంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లుపల్లి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె ప్రసన్న వివాహం శ్రావణ్ కుమార్ రెడ్డితో ఆదివారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో జరిగింది. ఈ వివాహ శుభకార్యానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు

## క్రైస్తవసోదర సోదరీలకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు

### - సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి నియోజకవర్గంలో క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలియజే సిననట్లు ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ తెలిపారు, ఈస్టర్ పండగ సందర్భంగా చర్చికి వెళ్లి ఫాదర్ చారి, హెప్సిబా లతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత గౌడ్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు క్రైస్తవ సోదరీ సోదరులకు అనేక సేవలందిస్తున్నాడని అన్నారు. ఆదివారం ఆయన ఈస్టర్ పండుగ పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రతి చర్చిల కు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ అన్ని రకాలుగా సహాయ సహకా రాలు అందిస్తున్నారు. అనిఅన్నారు ,అనంతరం ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండలంలోని పాస్టర్లు చారి , హెప్సిబా లు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా క్రైస్తవులకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ తోడ్పాటున అందిస్తూనారని వారు పేర్కొ న్నారు.క్రిస్టియన్లకు తోడ్పాటు అందించడం గర్వించదగ్గ విషయమని కొని యాడారు. ఎమ్మెల్యే మదన్ రావు ను ఆయన కుటుంబాన్ని జీసస్ ఎల్లవేళ లా కాపాడాలని అన్నారు.ఈస్టర్ పండగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాల కు ఎమ్మెల్యే మదన్ మోహన్ తరపున సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆశిస్సులు ఎప్పుడు ఉంటాయని ఆయన అన్నారు ఎల్లారెడ్డి నియో జకవర్గ పాస్టర్లు,సంఘ సభ్యులకు అన్ని రకాల అండదండలు ఉన్నాయి అని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బిట్ల సురేందర్, ప్రశాంత్, సోనీ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**సూర్య బాల్కొండ:**

బాల్కొండకు చెందిన పదో తరగతి 2003-2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం బాల్కొండ లోని ఎం.కే గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి తెలుగు పండిత్ శ్రీనివాస్, శ్యామ్ మనోహర్ సార్, నరసయ్య సార్, శివ శంకర్ సార్ పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమానికి విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ఆర్టీసీలో ఉద్యోగాలు - త్వరలో నోటిఫికేషన్

**సూర్య - మోపాల్,**



ఆర్టీసీలో భారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇటీవల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ తెలిపిన విషయం తెలిసి ందే. ఆర్టీసీ కొన్నేళ్లుగా నియా మకాలు లేక పని భారంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో 3,030 పోస్టులకు భర్తీ చేయడానికి ప్రభుత్వం అనుమతిచ్చిందని గతంలో సజ్జనార్ తెలిపారు. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ లో పోస్టులు భర్తీకి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. మొత్తం 3,038 ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన వెల్లడించారు. అందులో డ్రైవర్ 2000, శ్రామిక్ 743,డిప్యూటీ సూపరింటెంట్ (ట్రాఫిక్ )84, డిప్యూటీ సూపరింటెంట్ (మెకానికల్ )18,అసిస్టెంట్ సివిల్ ఇంజనీర్ 23,సెక్షన్ ఆఫీసర్ (సివిల్)11,అకౌంట్ ఆఫీసర్ 6,మెడికల్ ఆఫీసర్ జనరల్ 7, మెడికల్ ఆఫీసర్ స్పెషలీస్ట్ 7,పోస్టులకు భర్తీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.

## తిమ్మా నగర్ లో విట్టలేశ్వర విగ్రహ ప్రతిష్ట

**సూర్య పిట్లం**



పిట్లం మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో శ్రీ పాండురంగ విట్టలేశ్వర విగ్రహ ప్రతిష్టాపన చేయ డం జరిగింది. విగ్రహ ప్రతిష్టకు ముఖ్య అతిథిగా హంపీ పీటధిపతి విద్యా రాణ్యస్వామి అజారు అయ్యి భక్తులకు హిందూమత ధర్మా సందేహలు వివిరించడం జరిగింది. ఈకార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,జుక్కల్ అధికార ప్రతినిధి నల్లాల వినాయకుమార్, దేవేందర్ రెడ్డి, శాలివాహన సంగం నాయకులు గ్రామస్తులు యువకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో ఊరంత పండగా వాతావరణం నెలకొన్నది.

## గ్రామపాలన అధికారి (జీపివో) పోస్టులకు సర్కార్ పచ్చజెండా

**సూర్య - మోపాల్**




గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను మరింత పటిష్టంగా తీర్చిదిద్దెందుకు ప్రభుత్వం నూతనంగా జీపీవో పోస్టులను సృష్టించింది. మొదటగా వీటిని భర్తీ చేయడంలో వీఆర్ఏ, వీఆర్వోల మధ్య ఎంపిక పక్రియ చేపట్టాలని భావించిన పూర్తి స్థాయి అర్యతలను ఉన్నవారిని గుర్తించి, ప్రవేశ పరీక్షల ద్వారా నియమించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు సుమారు 7వేల మందికి ఆర్యతలు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే ఆసక్తిఉన్న అభ్యర్థుల నుంచి కలెక్టర్ల ద్వారా అప్షన్లు తీసుకునే పక్రియ కూడ ప్రారంభమైంది. అయితే కొంత మంది అభ్యర్థులు తమకు ఉన్న పాత సేవలు పోతాయానే ఆందోళనతో కోర్టుకు అశ్రాయించారు.దింతో ప్రభుత్వం డైరెక్ట్ రిక్రుమెంట్ తో పాటు వివిధ సర్దుబాట్ల పై సమగ్రంగా ఆలోచన మొదలు పెట్టింది.ఈ నియామక పక్రియ పై ఉన్నతధికారుల నుంచి సమాచారం. మొత్తంగా చుస్తే ఈ కొత్త నియామకాలు గ్రామీణ పరి పాలనలో మార్పును తీసుకరావడంతో పాటు, యువతకు మంచి అవకాశాలుగా మారనున్నాయి.

## పాల్వంచ గ్రామంలో పుస్తె మట్టెల వితరణ

### రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని పాల్వంచ మండలం పాల్వంచ గ్రామం తోట నడిపొల్ల స్వామి తల్లి కీర్తిశేషులు స్వరూప గార్ల పుత్రిక సౌజన్యకు తెలం గాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు అధ్యక్షతన పుస్తె మట్టెలు కమిటీ ఆధ్వర్యంలో తోట భూమయ్య రాష్ట్ర డైరెక్టర్ పోస్తే మట్టలు విస్తరణ చేయడం జరిగి నది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు కామారెడ్డి మండలాధ్యక్షులు కొమిరెడ్డి పెద్ద నారాయణ. జిల్లా కమిటీ మెంబర్ తోట బాల్ లింగం పాల్వంచ మండల అధ్యక్షులు నల్లాలఅంజయ్య మండల కోశాధికారి తోట సాయిలు బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట నరసింహులు పాల్వంచ గ్రామ అధ్యక్షులు తోట శ్రీనివాస్ తోట శ్రీకాంత్ క్యాషియరు తోట బాలయ్య తోట రాజేందర్ డాక్టర్ నరసింహులు లింగం కుల పెద్దలు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా వసతి గృహ ఆవరణలో టేకు చెట్ల నరికి వేత

## - నరికిన టేకు దుంగలను స్వాధీనం చేసుకున్న అటవీ అధికారులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం ఆవరణలో ఉన్న టేకు చెట్లను హాస్టల్ మ్యాట్రిన్ శారదా చెట్లను నరికి వేయించి కొన్ని దుంగలను హాస్టల్ లోని ఓ గదిలో పెట్టించి , మరి కొన్ని ఆవరణలో ఉండడం తో స్థానికుల అటవి శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.సమాచారం మేరకు కామారెడ్డి స్పెషల్ డిప్యూటీ రేంజ్ అధికారిని అనురంజని రెడ్డి ఆదివారం వసతి గృహ ఆవరణలో ఉన్న టేకు దుంగలను పరిశీలించి స్వాధీనం చేసుకొని హాస్టల్ సిబ్బంది సమక్షంలో ఓ గదిలో టేకు దుంగలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి అనురాంజని రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో ఉన్న ప్రజల ఇంటి ఆవరణలో ఉన్న



పంట పొలాల వద్ద ఉన్న చెట్లను నరికితే ముందస్తుగా అటవీశాఖ అనుమతులు తీసుకోవాలని తెలిపారు హాస్టల్ ఆవరణలో నాలుగు టేకు చెట్లను నరికారని వాటిని సాధనం చేసుకుని సీజ్ చేశామని నివేదికను పై అధికారులకు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు

**వసతి గృహ మ్యాట్రిన్ శారద వివరణ**

బాలికల వసతి గృహ మ్యాట్రిన్ శారద ను సూర్య మేజర్ న్యూస్ చరవాణిలో సాయంత్రం వివరణ కోరగా వసతి గృహంలో చెట్లను నరికినది వాస్తవమేనని సమాచారం ఇవ్వడం కొరకు ఈరోజు ఆదివారం ఉందని ఇవ్వలేక పోయామని చెట్లు పెరిగి పెద్దగా అవ్వడంతో కోతులకు నిలయంగా మారిపోవడంతో అక్కడున్న బాలికల కు రోజు కోతులతో ఇబ్బందు లకు గురిచేస్తున్నాయని వసతి గృహం నుండి బయటకు బాలికలు వస్తే చాలు వెంటనే కోతులు మీద పడి బాలికలు తినే ఆహారాన్ని లాక్కెళుతున్నాయని అన్నారు, అలాగే చెట్లు పెరిగి కరెంటు తీగలకు తాకడంతో అప్పుడప్పుడు కరెంటు వైర్లు తెగిపోవడం జరుగుతుందని అన్నారు ఇక ముందు ఇబ్బందులకు గురికా వద్దని అందుకే చెట్లను నరికి వేయడానికి అనుమతి ఇచ్చాము చెట్లు నరకడానికి అనుమతి కొరకు ఆదివారం సెలవు దినం ఉందని ఊరుకున్నామని తెలిపారు

# సుప్రీం తీర్పు హర్షనీయం

**సూర్య పిట్లం**



జర్నలిస్టుల విషయంలో సుప్రీం తీర్పు హర్షనీయమని, పిట్లం మండల ప్రెస్ క్లబ్ పేర్కొంది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, జర్నలిస్టుల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఎంతో శుభదాయకమని, ఈ తీర్పుతో సమాజంలో జరుగుతున్న వాస్తవ విషయాలు, ప్రజలకు తెలపడానికి ఎంతో దోహదపడుతుందని, దేశంలోని జర్నలిస్టులను బెదిరించిన, తిట్టిన, కొట్టిన 50 వేల జరిమానా తో పాటు, పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని, సుప్రీంకోర్టు తీర్పునివ్వడం పట్ల పలు జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి .ఈ తీర్పుతో జర్నలిస్టులు నిర్భయంగా వార్తలను రాసి ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలప దానికి ఎంతో దోహదపడుతుందని, తద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతుందని వారు పేర్కొన్నారు. సుప్రీం తీర్పుతో నైనా జర్నలిస్టులపై బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడే అరాచక శక్తులకు, ఇది ఒక గుణపాఠం లాంటిదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నీలకంటి లోక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆత్మకూరి భూమయ్య, కార్యదర్శి వడ్ల రవి, సహాయ కార్యదర్శి సాయి బాబా, కోశాధికారి హన్ను, సలహాదారులు మహబూబ్ పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా వెంకటేశ్వర ఆలయ ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వర శివ పంచాయతన దేవాలయ ఆరవ వార్షికోత్సవం ఆదివారం నేత్రపర్వంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో ఉదయం నుండి శ్రీ విశ్వాస్కేన ఆరాధన,స్వస్తి పుణ్యహవచనం, అఖండ దీప స్థాపన, కలశ స్థాపన, స్వామివారికి అభిషేకం, నూతన వస్త్రధారణ, గంధ పుష్ప నైవేద్యం, మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పబ్బ నాగరాజు గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి, కాశీనాథ్, నాగార్జున పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# రైతు మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం

**సూర్య వేల్పూర్**

ఈనెల 23న తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మహోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ తరపున రైతులకు ఆహ్వానం పలుకుతున్నట్లు వేల్పూర్ వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో 23 వ తేదీన భీంగల్, వేల్పూర్ మండలాల రైతులకు మహోత్సవం కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లుగా తెలిపారు. ఇట్టి మహోత్సవ కార్యక్రమం నిజామాబాద్ జిల్లా లోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో ఉంటుంది అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి ఒక్క రైతు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వ్యవసాయ అధికారులు కోరారు.

# నిజామాబాద్‌లో నేటి నుంచి రైతు మహోత్సవం

**- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు తుమ్మల, ఉత్తమ్, జూపల్లి**

**మూడు రోజుల పాటు కార్యక్రమాల నిర్వహణ వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్ల ప్రదర్శన**

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రైతు మహోత్సవం నిర్వహించనున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఉదయం 11.00 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమంలో రైతులు వారు పండించిన ఉత్పత్తులతో పాటు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల ఉత్పత్తులు సైతం ప్రదర్శనలో ఉంచనున్నారని, సుమారు 150 స్టాల్స్ ఏర్పాటు చేయడంజరిగిందని వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖల శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు నూతన వ్యవసాయ పద్ధతులపై మూడు రోజుల పాటు వర్క్ షాపు నిర్వహించనున్నారని కలెక్టర్ తెలిపారు. పురస్కారాలు అందుకున్న అభ్యుదయ రైతులతో పాటు రైతు ఉత్పాదక సంస్థలు తమ అనుభవాలు పంచుకునేందుకు రైతు మహోత్సవం వేదికగా నిలవనుందని అన్నారు.

# పేద మహిళలకు పుస్తె మట్టెల వితరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండల కేంద్రం లో పిప్పిరి చిన్న లక్ష్మి లింబాద్రి మరణించడంతో వారి కూతురు వివాహం సందర్భంగా అమ్మాయి భార్గవి మేనమామ లక్ష్మీ నారాయణ అభ్యర్థన మేరకు నాకు అనగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాసును అడగగా నేను మాజీ సదాశివ నగర్ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు ను పుస్తే మట్టలు ఇప్పించాలని కోరాగా రాజేశ్వరరావు సాయినేని ట్రస్ట్ ద్వారా గాంధారి మాజీ మార్కెట్ డైరెక్టర్ సత్యం రావు ద్వారా పుస్తె మట్టిలను ఇప్పించడం జరిగినది మరియు పెళ్లి పట్టు సారీని కూడా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంరావు నాగిరెడ్డిపేట మాజీ జడ్పిటిసి మనోహర్రావు గాంధారి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ శివాజీ రావు కాలభైరవ టెంపుల్ మాజీ చైర్మన్ సతీష్ గుప్తా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్ దండబోయిన సిద్ధరాములు కామారెడ్డి టిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి మరియు భార్గవి కుటుంబ సభ్యులు మేనమామ లక్ష్మీనారాయణ యాదగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఫైర్ సేఫ్టీ నిబంధాలను పాటించాలి. సీపీ సాయి చైతన్య

**సూర్య - మోపాల్**



పాఠశాలలు, పరిశ్రమలు, భావనలు, దుఃఖణాల్లో ఖచ్చితంగా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని సీపీ సాయి చైతన్య సూచించారు. అగ్నిమాపాక శాఖ వారోత్సవాలు ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని ఫైర్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు.ప్రమాద స్థాయి తక్కువగా వున్నప్పుడే స్పందిస్తే భారీ నష్టం వాటిల్లకుండా ఉండాలంటే ఫైర్ సేఫ్టీ పటరికరాలను అమర్చు కోవాలని సూచించారు. అనంతరం పదవి విరమణ చేసిన లీడింగ్ ఫైర్ మెన్లను సన్మానించారు. అలాగే ఆయా పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ నర్సింగ్ రావు, సూపరిండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ నిర్వాకుడి అరెస్ట్

**సూర్య- నవీపేట్:**



మండలంలో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో శనివారం రాత్రి మొబైల్ ఫోన్ లో ఐపీఎల్ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడుతున్నాడన్న పక్కా సమాచారం మేరకు నవీపేట్ కు చెందిన సాయి తేజ ను అదుపులోకి తీసుకొని విచారించగా నిజామాబాద్ కు చెందిన ప్రధాన సూత్రధారి ఇమ్రాన్ అనే వ్యక్తితో ముఠాగా ఏర్పడి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కన గ్రామాలకు చెందిన యువకులను ప్రలోభాలకు గురిచేసి బెట్టింగ్ ఆడితే అధిక లాభం వస్తుందని మాయ మాటలు చెప్పి నమ్మించి బెట్టింగ్ ముగ్గు లోకి దించి డబ్బులు జమ చేసి ఇమ్రాన్ కు పంపేవాడు. ఇమ్రాన్ బెట్టింగ్ ఆడడానికి ఐడి, పాస్వర్డ్ క్రియేట్ చేసి తిరిగి సాయి తేజకు పంపిస్తే సాయి తేజ ఇక్కడ డబ్బులు జమ చేసిన యువకులకు ఐడి, పాస్వర్డ్ ఇచ్చేవాడు. ఇతని వల్ల చాలామంది యువకులు ఆన్లైన్ లో బెట్టింగ్ పెట్టి డబ్బులు నష్టపోయారని ఆయన తెలిపారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసి ఆదివారం సాయి తేజను రిమాండ్ కు తరలించగా ఇమ్రాన్ పరారీలో ఉన్నాడని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. బెట్టింగ్ వల్ల డబ్బులు మరియు మానసిక ప్రశాంతతను కోల్పోయి డిప్రెషన్ లోకి వెళ్లి చాలామంది ఆత్మహత్య చేసుకుంటున్నారు కాబట్టి యువత బెట్టింగ్ జోలికి వెళ్లకూడదని తెలిపినారు. మండలంలో ఎవరైనా బెట్టింగ్ పాల్పడుతున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరినారు.

## ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక మహిళ తక్షణమే స్పందించి, సాహసోపేతంగా రక్షించిన పిట్లం పోలీస్ స్టేషన్ బ్లూ కోర్ట్ సిబ్బంది

**- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో పిట్లంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకున్న సంఘటనలో, బ్లూ కోర్ట్ డ్యూటీ పోలీసులు తమ ధైర్యంతో ఒక ప్రాణాన్ని కాపాడుతూ ఆదర్శంగా నిలిచారు. పిట్లం గ్రామానికి చెందిన గుణిజి సునీత కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనోవేదనకు లోనై, గ్రామ శివాలయం సమీపంలోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశారు. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు వెంటనే 100 నెంబర్‌కు సమాచారం అందించారు.సూచన అందిన వెంటనే స్పందించిన బ్లూ కోర్ట్ సిబ్బంది, జి. రవిచంద్ర కానిస్టేబుల్ మరియు హెూంగార్డు మారుతి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని, తమ ప్రాణాలను లెక్కచేయకుండా చెరువులోకి దూకి బాధితురాలిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందేలా చేశారు.ఈ సాహసోపేతమైన చర్యను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రశంసించి, స్పందించిన సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న పోలీసు సిబ్బంది, తమ సేవా ధ్యేయాన్ని ఈ సంఘటనలో మరోసారి నిరూపించారని ఎస్పీ తెలిపారు.